**గోదావరి పుష్కరాల నిర్వహణకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి**




2 లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 10 సెప్టెంబరు, 2025 | పేజీలు : 08


**గురుకుల పాఠశాల పాత డార్మెంటరీ బ్లాకు కూలిన ఘటనలో**

# విద్యార్థులు సురక్షితం

ప్రమాదం జరిగిన వెంటనే హుటాహుటిన ఘటనా స్థితికి కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** లింగం పల్లి గురుకుల పాఠశాల పాత డార్మెటరీ బ్లాకు కూలిన ఘటనలో విద్యార్థులు సురక్షితంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య హుటాహుటినా పాఠశాలకు చేరినట్లు పాఠశాలలో చేపట్టిన ఎస్‌డి ఆర్‌హెచ్ బృందం సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం, మునిపల్లి మండలంలోని తెలంగాణ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ సోసైటీ స్కూల్ యొక్క పాత డార్మిటరీ బ్లాక్ మంగళవారం మద్యాహ్నం కూలిన ఘటనల విద్యార్థులకు ఏలాంటి ప్రమాదం లేదని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన కలెక్టర్ లింగంపల్లి రెసిడిన్షియల్ గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్బంగా పాఠశాలలో ఎస్‌డిఆర్‌హెచ్ బృందం చేపట్టిన సహాయక చర్యలు కలెక్టర్ పర్యవేక్షించారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సోసైటీ ఆద్వర్యంలో నడుస్తున్న మునిపల్లి మండలం లింగంపల్లి గురుకుల పాఠశాలలో 1984 నిర్మించిన పాత హాస్టల్ భవనంలో మంగళవారం మద్యాహ్నం గోడ కూలిన ఘటన చోటుచేసుకుంది విషయం తెలిసిన వెంటనే కలెక్టర్ ప్రావీణ్య హుటాహుటినా గురుకుల పాఠశాలకు చేరకున్నారు. గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు సుమారు 601మంది విద్యార్థులు చదువుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులంతా తరగతి గదిలో ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. ఈ సమయంలో హాస్టల్ భవనం పక్కగా వెళుతున ముగ్గురు విద్యార్థులు ఈ ఘటనలో స్వల్పంగా గాయాలయ్యాయని వారికి జహిరాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఎన్డీఆర్ఎఫ్



బృందం కూలిన మట్టి తొలగింపు మట్టి శిఖరాకింద ఉన్న విద్యార్థుల ట్రంకు బాక్సులు వ్యక్తిగత సామాగ్రిని సురక్షితంగా బయటకు తీస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రమాదరకరమైన శిథిలావస్థకు చేరిన భవనాల వద్దకు వెళ్లకుండా కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు తాత్కాలింకగా వసతికి ఇలాంటి ఇబ్బందులు లేవని అందుబాటులో ఉన్న తరగతి గదులు హాస్టల్ గదుల్లో తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇంజనీరింగ్ శాఖ అధికారులు సంఘటనా స్థలంలో పాడైన భవనాలను కూల్చివేయడం వినియోగించటానికి వీలుగా ఉండే గదులకు తక్షణ మరమ్మతులు చేపట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవన నిర్మాణం కోసం రూ. 7 కోట్లతో ప్రభుత్వానికి ఆమోదం కోసం ప్రతి పనులకు సమర్పించినున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని విద్యార్థుల భద్రతకు ఏలాంటి సమస్యలు లేవని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.




# నిక్షయ్ మిత్ర సర్టిఫికెట్స్ పంపిణీ

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** క్షయ వ్యాధిగ్రస్తులకు "న్యూట్రిషన్ కిట్స్" అందించిన, కాలోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు'కాళోజీ జయంతి' సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళపల్లి రవీందర్ రావు 'నిక్షయ మిత్ర' పత్రాలను అందించారు. ఎన్టీఆర్ స్టేడియంలో కాలోజి నారాయణ జయంతి కార్యక్రమం లో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శాసన మండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందించిన కాళోజి వాకర్స్ సభ్యులను అభినందించారు. సమాజంలో సమస్యలు గుర్తించి సమాజ సేవ చేస్తున్న కాళోజీ వాకర్స్ సభ్యులని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్ప కుండ మందులు వాడటం, సరైన అవగాహనా కలిగి ఉంటే క్షయ వ్యాధిని నిర్మూలించ వచ్చని తెలిపారు. వీటి తోపాటు న్యూట్రిషన్ ఆహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యానికి మంచి జరుగుతుంది సూచించారు. ఈ కార్యక్రమం లో క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజ్జయ్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మాజీ కౌన్సిలర్ ఎడ్ల వేణు, కాళోజి వాకర్స్ సభ్యులు: డోలి సత్యనారాయణ, పట్టాభి, లక్ష్మయ్య, సోమా విష్ణువర్ధన్, మైస నాగయ్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తోట శ్రీను, వంగ అశోక్, అక్బర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పిడి యాక్ట్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన మెహదీపట్నం ప్రాంతానికి చెందిన ముద్దంగుల ఆదిత్య పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ పరకాల పోలీసులకు గత జూన్ 6 తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ముఠా నుండి పోలీసులు సుమారు 63 లక్షల 622 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎవరైనా రైతన్నలను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



మాజీ కుడా చైర్మన్, ఒబిసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా హనుమకొండలోనీ నక్కలగుట్టలో ఉన్న కాళోజి నారాయణరావు విగ్రహానికి పూలమాలలు వేసి కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు ఆశయాలను ముందుకు కొనసాగించడానికి ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మాటలను తూటాలలాగా మలిచి సమైక్యాంధ్ర గుండెల్లో నిద్రపోయిన మహాకవి కాళోజి నారాయణరావు అని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. కాళోజీ నారాయణరావు రచనలు, పదాలు, మాటలు ప్రజల కోసం, ఉద్యమాల కోసం ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. ప్రజల కోసం పదాలను పద్యాల రూపంగా అల్లిన మహా గొప్పకవి కాళోజి నారాయణరావు అని మాజీ కుడా చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, ఓబిసి నాయకులు రామస్వామి గౌడ్ పులి రజనీకాంత్, పులి సారంగపాణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ నాయకులు కరుణాకర్ నివాళి

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా హనుమకొండలోనీ నక్కలగుట్టలో ఉన్నకాళోజి విగ్రహానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్ తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు.

# లంబాడీల రిజర్వేషన్‌పై కుట్రలు మానుకోవాలి

**ప్రజాపక్షం/హనుమకొండ :** లంబాడీల రిజర్వేషన్ పై కుట్ర చేస్తున్న మాజీ ఎంపీ సోయం బాపూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మానుకోవాలని లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, డాక్టర్ గుగులోతు రాజు నాయక్ డిమాండ్ చేశారు.మంగళవారం హనుమకొండ నక్కలగుట్ట ఠాను నాయక్ విగ్రహం వద్ద లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన లంబాడి ఆత్మగౌరవ మార్చ్ లో వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 342 ద్వారా 1976లో ఎస్టీ జాబితాలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు, రాష్ట్రపతి ముద్ర ద్వారా ప్రత్యేక బిల్ చేసి ప్రత్యేక భాష, వేషం, సంస్కృతి, సాంప్రదాయాలు, తండాలను ఏర్పాటు చేసుకొని ఉన్న లంబాడీలను ఎస్టి



జాబితాలో ఇందిరాగాంధీ నాయకత్వంలో చేర్చారని, కావాలని రాజకీయ కుట్రతోనే అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని అన్నారు. ఇందులో లంబాడీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాజ్యాంగాన్ని నమ్ముకుని ఈ దేశ మూలవాసులుగా ఉన్న లంబాడీలు స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో, రైతాంగ సాయుధ పోరాటంలో, ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలను అర్పించి కొట్లాడి ముందు వరుసలో ఉన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా లంబాడీల ర్యాలీని పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా ఉద్రిక్తత చోటు చేసుకున్నది. ఈ కార్యక్రమంలో గిరిజన సీనియర్ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఉదయ్ సింగ్, ఆంగోత్ భద్రయ్య, కెలోతు బిక్షపతి నాయక్, లకవతు రవీందర్ నాయక్, అశ్విన్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల శాంతి ర్యాలీకి తరలిన గిరిజన నాయకులు

**ప్రజాపక్షం/ తొర్రూరు :** వరంగల్‌లో నిర్వహించిన లంబాడీల శాంతి ర్యాలీకి తొర్రూరు మండలం నుంచి గిరిజన నాయకులు, వైద్యులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. లంబాడీల ఐక్యతను చాటుకునేందుకు వరంగల్‌లో నిర్వహించిన లంబాడీ శాంతి ర్యాలీకి భారీ సంఖ్యలో తరలి వెళ్లినట్లు లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ ధరావత్ కిషన్‌నాయక్, నియోజకవర్గ కన్వీనర్ ధరావత్ జైసింగ్‌నాయక్‌లు తెలిపారు. లంబాడీల శాంతి ర్యాలీకి మంగళవారం తొర్రూరులోని పాలకేంద్రం వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి తరలి వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీలను గిరిజన తెగ నుండి తీసివేయాలని కొంతమంది నాయకులు కుట్ర చేస్తున్నారని, అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పేందుకు వరంగల్‌లో నిర్వహించిన శాంతిర్యాలీకి లంబాడీలు భారీ సంఖ్యలో తరలి వెళ్లి సత్తా చూపించామన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడ వైద్యులు డాక్టర్ నర్సింహా, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ అనిల్‌నాయక్, డాక్టర్ సునీల్‌నాయక్, డాక్టర్ సురేశ్‌నాయక్, గిరిజన సామాజికవేత్త సాయికృష్ణ, గిరిజన నాయకులు కాలునాయక్, ధరావత్ సోమన్న, స్వామినాయక్, యాదగిరినాయక్, సురేశ్‌నాయక్, జాటోతు రమేశ్‌నాయక్, టీకునాయక్, డీవో శంకర్, బాలునాయక్, రమేశ్‌నాయక్, శంకర్‌నాయక్, నాగేశ్వర్, భోజ్యానాయక్, దేవుడు, జగన్, బాబురావుతదితరులు పాల్గొన్నారు.

## రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** రైతాంగానికి యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బిజెపి నాయకులు మండిపడ్డారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేడ్కర్ సెంటర్‌లో బిజెపి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి 10లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని సిఫారస్ చేస్తే కేంద్రం 11లక్షల మెట్రిక్ టన్నులు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొంరయ్య, దుర్గాసింగ్, చిదురాల రమేష్, ఊసకోయిల కిషన్, గుండెల్లి సదానందం, బొజ్జపురి పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల నిర్వహణకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి పుష్కరాలు నిర్వహణకు శాఖల వారిగా చేయాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, అగ్నిమాపక, వైద్య, ఆర్టీసీ, విద్యుత్తు, ఉద్యాన, ఆర్‌అండ్‌బి, మహిళా సంక్షేమ, జాతీయ రహదారులు, మత్స్య, దేవాదాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో ముందుగానే భక్తులకు చేపట్టాల్సిన సౌకర్యాలపై సమగ్ర కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, శానిటేషన్, వైద్య, రవాణా, భద్రత తదితర సౌకర్యాలను సమగ్రంగా కల్పించాల్సిన అవసరం ఉన్నందున రానున్న 3 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇతరశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అందించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్‌ను అందించాలని తొర్రూరు డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి పంజాల వెంకన్న అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట జీఆర్ చంద్రయ్య అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఆర్టీసీ సంస్థకు నిజాయితీగా సేవలు అందించామని, ఈపీఎఫ్ ఆధారంగా వచ్చే పెన్షన్ సరిపోక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు విశ్రాంత ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ అందించాల్సి ఉన్నా ఆర్టీసీ అధికారులు అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చి ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులను ప్రభుత్వం ఆర్టీసీ సంస్థ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**ప్రజాపక్షం/ మరిపెడ:**అన్యాయాన్ని ఎదిరించటమే అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయటమే కాళోజీ నారాయణరావుకు మనమిచ్చే నిజమైన నివాళి అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు అన్నారు. మంగళవారం కాళోజీ జయంతి తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మరిపెడ ఉన్నత పాఠశాలలో కాళోజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు సుధా, మంజుశ్రీ, విద్యార్థులకు పద్య పఠనం, వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం, నృత్యం, తెలంగాణ కవి పరిచయాలు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్,ఉపాధ్యాయ బృందం జనార్ధనాచారి,దేవుల,శ్రీశైలం, స్వప్న,ప్రకాష్,శౌరి,ప్రసాదరావు,సారయ్య జహెదా,సురేష్,బాబురావు, అనిత,రాజ కుమారి,పద్మ,శంకర్, సుజాత,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భాష, యాస, సంస్కృతిని భావితరాలకు అందించిన గొప్ప వ్యక్తి కాళోజీ





**ప్రజాపక్షం/జనగామ టౌన్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కాళోజి చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, వరుధిని, రజిత, గణేష్, భాను, ముక్తాదిర్, నాగేందర్, కరుణాకర్, ప్రియదర్శిని, రేఖ, శంకర్, షహనాజ్, తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** దామెర మండలంలోని ఒగ్లాపూర్‌లోని డిస్నీ ల్యాండ్ హైస్కూల్‌లో కాళోజీ నారాయణరావు 111వ జయంతి సందర్భంగా తెలంగాణ మాండలిక భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్ల య్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మి నివాసం, కరస్పాండెంట్ బాలుగు శోభారాణి, డైరెక్టర్లు దయ్యాల రాకేష్ భాను, దినేష్ చందర్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వాలన చేశారు. తెలుగు భాష ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, తిరుమలేష్, సారంగపాని, భవాని, స్రవంతి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నర్సంపేట :** నర్సంపేట మండలం లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్ లో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ హాజరై కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.డి రియాజుద్దీన్, రమేష్, భాగ్యలక్ష్మి , విశాల, గణేష్ ,నరేష్, రంజిత్, రవీందర్, విజయ రాణి తదితరులుపాల్గొన్నారు.

**మహాదేవపూర్:**భావితరాలకు భాషయాస సంస్కృతిని అందించిన గొప్ప వ్యక్తి ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని పిఆర్టియూ తెలంగాణ జిల్ల అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల శ్రీనివాస్,పసుల శంకర్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో తెలుగు భాషా దినత్సావాన్ని పురస్కరించుకుని ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి ఉత్సవాలను ఘణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాన తెలుగు భాష ఔన్నత్యాన్ని,తెలంగాణ మాండలికం గొప్పదనాన్ని కొనియాడారు. పాఠశాల కాంప్లెక్స్ కార్యదర్శి కళ్యాణి,జిల్లా చేకుముకి కన్వీనర్ బొట్ల సాంబయ్య,ప్రధానోపాద్యాయులు బొమ్మన తిరుపతి రెడి,మనోజ్,సంపత్ రెడ్డి,సుదాకర్,నరేష్,రామచంద్ర మూర్తి, మల్లేశం,శ్రీమంజరి,నవీన,వసంత,సునీత,సర్వత్ సుల్తానా, మహేష్,అఖిలేష్,తదితరులు పాల్గొన్నారు.

**కేయూ క్యాంపస్ :** ధిక్కార స్వరం కాళోజి, ఆశయాలు సదా ఆచరణీయమే అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా కవి కాళోజి నారాయణ రావు 111వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్లతో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పోలీస్ కమిషనరేట్‌లో**

ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్ తో పాటు ఏ.ఓ, ఏసీపీలు, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

**మంగపేట:**మండలంలో కమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ మాండలిక బాషా దినోత్సవం( కాళోజి జయంతి) ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు బోనాలు బతుకమ్మలు పీరిలు పాస్టర్ మేరీ వేశాధారణ కోయ డాన్సుమరియు లంబాడి డాన్స్ తీజ్ బుట్టలు పోతారాజులు వంటి వేశధారణ తో అంబేద్కర్ సెంటర్ వరకు సంస్కృతిక ర్యాలీ తీశారు. టిఎస్ యు టిఎఫ్ మంగపేట అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాజు ఏఏపిసి చైర్మన్ అనిత విఓ అధ్యక్షులు పార్వతి నళిని ఏంఅర్సి శ్రీధర్ రేగుల గూడెం పీఎస్ హెచ్ఎం ప్రేమ్ కుమార్ ఉపాధ్యాయులు ప్రసాద్ సునీత నాగలక్ష్మి నాగమణి రమేష్, మౌలాలి నరేష్ నర్సింహారావు వేణుమాధవ్ రెడ్డి రాజేశ్వర్ రావు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఖిలా వరంగల్ :**తెలంగాణ భాషా దినోత్సవం,కాళోజి 111వజయంతిసందర్భముగా జడ్పీ హెచ్ ఎస్ గాడేపల్లి పా ఠశాల యందు కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు. సమావేశమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న అధ్యక్షత వహించి విద్యార్థులకు తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను తెలియపరుచుచూ కాళోజికి చెందిన రచనలు వాటికి గల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు కూడా స్ఫూర్తివంతమైన ప్రసంగాలు చేశారు కాళోజి చే రచించబడిన కవితలు ప్రదర్శించారు యందు ఖిలావరంగల్ మండలము యందు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కాబడిన గాడేపల్లి పాఠశాల ఆంగ్ల భాషా ఉపాధ్యాయుడు పాపిరెడ్డి ని పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, కుమార స్వామి, సరళ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**జఫర్‌గడ్:** ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణ రావు జయంతి కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్‌కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు కలిసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ పీవో భూక్య రాజు, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**లింగాలఘణపురం:**ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకొని, మంగళవారం మండల కేంద్రంలో ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రఘురామకృష్ణ, పంచాయతీరాజ్ ఇంజనీర్ టి.శ్రీనివాస్, మండల సూపర్డెంట్, ఈ సీతారాం నాయుడు, ఏపీవో, సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ మల్టిపుల్ అవార్డు అందుకున్న నవీన్




**ప్రజాపక్షం/ తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు చిదిరాల నవీన్‌కుమార్ చేపట్టిన సేవలకు గుర్తింపుగా లయన్స్ క్లబ్ మల్టిపుల్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని కొంపెల్లి కేవీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన మల్టిపుల్ అవార్డును చిదిరాల నవీన్‌కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తమ్మి రమేశ్, కోశాధికారి భోనగిరి శంకర్, బృందం చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి మల్టిపుల్ అవార్డుకు ఎంపిక చేశారని చెప్పారు. ఈ అవార్డును అందించిన లయన్స్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తమ్మి రమేశ్, భోనగిరి శంకర్ సహాయ, సహకారాలు మరువలేనివని అన్నారు. ఈ అవార్డు తనదే కాదని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు మిత్రులందరిది అని చెప్పారు. లయన్స్ క్లబ్ పెద్దల సలహాలు, సూచనలు అందిస్తూ ముందుండి నడిపించే లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మి నర్సింహారావు, రేవూరి వెంకన్న, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, దామెర సరేశ్, తుమ్మేటి వెంకట్‌రెడ్డి, డాక్టర్ యాదగిరిరెడ్డి, కిరణ్‌కుమార్, జెడ్‌సీ రేగూరి శ్రీదేవితో పాటు పలువురు ప్రతినిధులు వైద్య శిబిరాల విజయవంతానికి కృషి చేసిన లయన్స్ క్లబ్ తొర్రూరు బృందానికి అభినందనలు తెలిపారు.

## చెట్ల తొలగింపుకు బహిరంగ వేలంలో పాల్గొనాలి

**ప్రజాపక్షం/జనగామ:** జనగామ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చెట్ల తొలగింపునకు ఆసక్తిగల అభ్యర్థులు బహిరంగ వేలంలో పాల్గొనాల్సిందిగా జిల్లా అటవి క్షేత్ర అధికారి ఆర్ కొండల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో 132 చెట్లు ఉన్నాయని వాటిని తొలగించేందుకు ఈనెల 12వ తేదీన ఉదయం గురుకుల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించే బహిరంగ వేలంలో ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొని రూ.10వేలు ఈఎండీ జమ చేయాల్సిందిగా ఆయన తెలిపారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**ప్రజాపక్షం/జనగామ :** అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ దేవరుప్పుల మండలంలోని పెద్దమడూర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించి జిల్లా పరిషత్ హైస్కూల్, అదే కాంపౌండ్‌లో ఉన్న ప్రైమరీ స్కూల్, అంగన్వాడి కేంద్రంల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీనలకై గ్రామంలో పర్యటించిటి ఇండ్ల నిర్మాణాలను సందర్శించారు. కలెక్టర్ వెంట మండల అధికారులు. తహశిల్దార్ ఆందాళు, ఎంపీడీవో సురేష్, ఎంఈవో కళావతి, ఆర్ఐ రాజు, పంచాయితి సెక్రటరీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల జోలికొస్తే ఊరుకోం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** లంబాడీల జోలికొస్తే ఊరుకోమని సంఘం నాయకులు భూక్య జుంలాల్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలో వివిధ తండాలకు సంబంధించిన గిరిజన లంబాడీ జిల్లా కో కన్వీనర్ బానోతు రామకోటి నాయక్, భూక్య జుంలాల్ నాయక్, నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే శాంతియుత ర్యాలీకి మద్దతుగా తరలివెళ్లారు. అంతకుముందు వారు మాట్లాడుతూ లంబాడీలను గిరిజన రిజర్వేషన్ నుంచి ఎవరైతే తొలగించాలని చూస్తున్నారో వారు సుప్రీంకోర్టులో వేసి పిటిషన్‌ను వాపస్ తీసుకోవాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, బీమ సింగ్, సోమ్లు, రాజశేఖర్, అంజయ్య, మోహన్, శివరాం, పూల్‌సింగ్, మాన్సింగ్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

### మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** విద్యార్థులు కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని, కళలు విద్యార్థుల ఒత్తిడిని దూరం చేస్తాయని, ఉపాధ్యాయులు విద్యార్థుల ఆసక్తి గుర్తించివారు ఎంచుకున్న రంగంలో ప్రోత్సహించాలని మండల విద్యాధికారి ఏ శ్రీనివాస్ రెడ్డిసూచించారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో నిపిఎంశ్రీ జెడ్‌పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ శ్రీనివాస మాట్లాడుతూ విద్యార్థులు కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని కళలు విద్యార్థుల ఒత్తిడిని దూరం చేస్తాయని, ఉపాధ్యాయులు విద్యార్థుల ఆసక్తిని గుర్తించి వారు ఎంచుకున్న రంగంలో ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు భారతి, శ్రీదేవి, శ్రీధర స్వామి, నితిన్,శ్రీధర్, లీలావతి,చైతన్య సిఆర్పిలు రాజ్ కుమార్, రజిని కుమారి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు విశిష్టమైన స్థానం

### శివాని కళాశాల కరస్పాండెంట్ స్వామి గౌడ్




**ప్రజాపక్షం/హసన్ పర్తి :** తెలంగాణ భాష ఒక విశిష్టమై స్తానాన్నినకలిగి ఉన్నదని,తల్లి ప్రేగు నుంచి గర్భస్థ శిశువుకు ప్రాణాధార ఎలా ప్రవహిస్తుందో తల్లి భాష నుండి మనిషికి జ్ఞానధార అలాగే సంక్రమిస్తుందని శివాని కళాశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి గౌడ్ తెలిపార్. హనుమ కొండ జిల్లా హసన్ పర్తి మండలం బీమారం గ్రామం శివాని డిగ్రీ కళాశాలలో మంగళవారం కాళోజి నారాయణరావు జయంతి నిపురస్కరించుకొని రాష్ట్ర తెలుగు భాష దినోత్సవాన్ని కళాశాల యజమాన్యం, విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపక బృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాళ్లపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ తెలుగు భాష ఒక విశిష్టమైన స్తానాన్ని కలిగి ఉన్నదని తల్లిప్రేగు నుంచి గర్భస్థ శిశువుకు ప్రాణాధార ఎలా ప్రవహిస్తుందో తల్లిభాష నుండి మనిషికి జ్ఞానధార అలాగే సంక్రమిస్తుందని స్వామి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వడ్డే సురేష్, ప్రిన్సిపాల్ సంజీవు మాట్లాడుతూ పరభాషపై మోజుకలిగి మాతృ భాషపైశ్రద్ధ ,ప్రేమ లేకపోవడమే అమ్మ ఒడినుండి నేర్చుకునే భాష కనుమరుగు అవుతుందని,మాతృ భాష ద్వారా రసాను భూతి, ఉత్తమ సంస్కారం,మానవతా విలువలు, సామాజిక నైతిక విలువలుపొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సురేందర్ రెడ్డి ,చంద్రమోహన్, రాజ్ కుమార్, సురేష్ ,మురళీధర్ సంతోష్ రెడ్డి, డాక్టర్ శివకుమార్,అధ్యాపక బృందం ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాస్ రెడ్డి ,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంటు సరఫరా లేక బ్యాంకుకు తాళం వేసిన అధికారులు



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అలంకానిపేటలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సేవలు కరెంటు సరఫరా లేకపోవడంతో మంగళవారం నిలిచిపోయాయి. బ్యాంకుకు వచ్చిన వినియోగదారులను లోనికి రానివ్వకుండా బ్యాంక్ అధికారులు బ్యాంకుకు తాళం వేసి బయటనే ఉంచడం హేయమైన చర్యగా వినియోగదారులు బ్యాంకు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. బ్యాంకులో కరెంటు సరఫరా లేకపోతే ప్రత్యామ్నాయంగా ఇన్వర్టర్ లేదా ఏదో ఒకటి ప్రతి బ్యాంకులో ఉంటుంది కానీ ఇక్కడ లేకపోవడం అధికారులు నిర్లక్ష్యం కాదా అని పలువురు ఖాతాదారులు ప్రశ్నించారు. కొందరు ఈ ఎం ఐ, మహిళా సంఘాల పొదుపు, రుణాలు, చివరి రోజు బ్యాంకులో చెల్లించాల్సి వస్తే వారందరూ నిరాశతో వెనుతిరిగి వెళ్ళిపోయారు. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్యాంకు వినియోగదారులు ఖాతాదారులు పత్రిక విలేకరులతో అన్నారు.

## సుధాకర్‌కు జర్నలిస్టు నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ రాగన్న దర్వాజలోని బైరం హాస్పిటల్ లో కిడ్నీ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ధర్మసాగర్ ప్రజాపక్షం రిపోర్టర్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టె సుధాకర్ ను జర్నలిస్టు నాయకులు మంగళవారం పరామర్శించారు. కొట్టె సుధాకర్ త్వరగా కోలుకోవాలని ఆ కాంక్షించారు. పరామర్శించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అద్యక్ష,కార్యదర్శులు రాజిరెడ్డి, తోట సుధాకర్, నాయకులు ఎండి ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ పాఠశాలలో వైభవంగా తెలుగు దినోత్సవం

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి విచ్చేసి ఉపాధ్యాయులకు విద్యార్థిని, విద్యార్థులకు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు పాఠశాల ప్రిన్సిపాల్ కొలగాని రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు, వేగు చుక్క, ఉద్యమమే ఊపిరిగా, తెలంగాణ గొడవను, నా గొడవగా భావించి నిజాం పాలకుల నిరంకుశత్వాన్ని అక్షరాయుధంతో అణిచివేసిన ప్రజాకవి కాళోజి జన్మదినమే తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పూర్ణేందర్, చంద్రమౌళి, సుకృత, సురేష్, సోనియా, రవి, శ్రీకాంత్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోల్కొండ సామ్యూల్ కుటుంబ సభ్యులకు పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ సూచనల మేరకు ఆయన అభిమానులు మంగళవారం కొన్ని నెలలు సరిపడా బియ్యం,నిత్యావసర సరుకులు అందించారు.ఇటీవల అనారోగ్యంతో గోల్కొండ సాయ్యూల్ మృతి చెందిన విషయం తెలుసుకున్న పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిర్ర మహేష్,చింతకుంట్ల సతీష్, నల్లబూగ నాగరాజు,ఆసుపత్రి సిబ్బందిహసన్,తదితరులుపాల్గొన్నారు.

## రైతులకు యూరియా కష్టలు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** ఆరుగాలం కష్టపడి పంటలు పండించి దేశానికి అన్నం పెడుతున్న రైతులకు యూరియా కష్టలు తప్పడం లేదు.టేదు మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపు వద్ద యూరియా కోసం మంగళవారం ఉదయం నుంచి భారీ క్యూలైన్ కట్టారు. మహిళా రైతులు కూడా క్యూలైన్‌లో యూరియా కోసం తిప్పలు పడాల్సి వచ్చింది.పంటలు సాగు కాలం పూర్తయ్యే దశకు చేరుకున్నప్పటికి సరిపడా యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులు వాపోయారు.రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో పంట నష్టపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సరిపడా యూరియా అందించి అదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రీ ఆర్‌డి క్యాంపుకు సెలెక్ట్ అయిన కెయు విద్యార్థిని



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ విభాగం నుండి అక్షయ పొన్నం సిఎస్ఇ బ్రాంచ్ నుండి ఎంపిక అవడం జరిగింది.కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కె ప్రతాపరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, అకుట్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ బి వెంకట్రాం రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భిక్షాలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూర్పాటి వెంకటేష్, పి రచన ,కళాశాల సూపరిండెంట్ వీరు నాయక్ అభినందనలు తెలిపారు.

## 10న బిసి మహిళా చైతన్య సదస్సు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ రాంనగర్ లోని బీసీ భవన్ లో ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ( ఓబీసీ) మహిళా విభాగం నాయకులు సమావేశమై ఉద్యమ కిరణం, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నక్కలగుట్ట హరిత హోటల్ లో ఈనెల 10న బీసీ మహిళా చైతన్య సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. ఓబిసి మహిళా నాయకులు, కార్పొరేటర్లతో కలిసి బీసీ మహిళా చైతన్య సదస్సు వాల్ పోస్టర్ ను ఓబీసీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ టీ.విజయలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబీసీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన స్థాయిలో రైతాంగ పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించిన వీరవనీత అని గుర్తు చేశారు.

# పిఆర్‌టియు భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించండి

### డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్‌కు పిఆర్‌టియు మండల శాఖ వినతి



**ప్రజాపక్షం/ మరిపెడ:** మరిపెడ మండలంలో పిఆర్‌టియు మరిపెడ మండల శాఖ 215 మంది ఉపాధ్యాయులతో మండలంలో అత్యధిక సభ్యత్వాన్ని కల్గి ఉన్నదని మండల కేంద్రంలోని ఉపాధ్యాయులకు సంఘ పక్షాన మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం పిఆర్‌టియు సంఘానికి ఉన్నందున మండల కేంద్రములో పిఆర్‌టియు సంఘ భవనం కోసం స్థలాన్ని మంజూరీ చేయాలని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల సన్మాన కార్యక్రమానికి సీతారాంపురం పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ జాటోత్ రాంచంద్రునాయక్ కు పిఆర్‌టియు మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతు ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి పిఆర్‌టియు భవన నిర్మాణానికి స్థలాన్ని మంజూరీ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు సంఘం రాజీ లేని పోరాటం చేస్తుందని, ఉపాధ్యాయు ల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్, సంఘం బా ధ్యులు లింగయ్య, రాంమోహన్, సునీల్, యాకయ్య, కరుణాకర్, వెంకన్న, యాదగిరి,రవి తదితరులు పాల్గొన్నారు.

**లయన్స్‌కు రాష్ట్ర అవార్డులు**

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కేంద్రానికి చెందిన లయన్స్ నాయకులు కన్న పరుశరాములు, కృష్ణజీవన్ బాజ్, రవీందర్‌రెడ్డి, జయహరి, రంజిత్‌కుమార్‌కు మల్టిపుల్ జిల్లా తెలంగాణ స్థాయిఅవార్డులు లభించాయి. సోమవారం రాత్రి కొంపల్లి కేవీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన వేడుకలో లయన్స్ ప్రముఖులు, పూర్వ డైరక్టర్లు బాబురావు, సునీల్ కుమార్, 320ఎఫ్ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి అవార్డులను వారికి ప్రధానం చేశారు. వీఇకి మల్టిపుల్ జిల్లాస్థాయి అవార్డులు సాధించడం పట్ల స్థానిక క్లబ్‌ల నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## ఆరంభ శూరత్వమేనా అధికారులే ఆలస్యం చేస్తే ఎలా



**ప్రజాపక్షం/నెక్కొండ:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ప్రతి మండలంలో ఒక మోడల్ గృహాన్ని ఇందిరమ్మ నిబంధన మేరకు గృహ నిర్మాణ సంస్థ అధికారులు నిర్మించి, నిర్మించిన గృహాన్ని లబ్ధిదారులకు చూపించి మీరందరూ ఇలాగే నిర్మించుకోవాలని తెలుపుతున్న గృహ నిర్మాణశాఖ అధికారులు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో నెలలు గడుస్తున్న బేస్మెంట్ లేవలే ఉంచడంతో పలువురు అసహనాన్ని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ ఇండ్లు ఇలాగే నెలల తరబడి నిర్మించుకోవాలా అంటూ వ్యంగ్యంగా ప్రతిపక్ష నేతలు అంటున్నారు. అధికారులే ఇలా చేస్తే లబ్ధిదారుడు ఎలా మరి.

## నిందితులపై కేస్ నమోదు చేసి అరెస్టు చేయాలి

### తహసీల్దార్‌ను సస్పెండ్ చేయ్యాలని బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియార్ అసిస్టేంట్ వాంకుడోతు కల్పనపై కాంగ్రేస్ పార్టీ నాయకుల ఓత్తిడిలు తట్టుకోక ,అధికారి సహకారం లేదని సోమవారం కార్యాలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన కల్పన కుటుంబానికి తగిన న్యాయం చేయ్యాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో త హసిల్ధార్ కార్యాలయం ముందు ధర్నా మం గళవారం నిరసన కార్యక్రమం చేశారు . బిఆర్ఎస్ మాజీ జడ్పి ఫ్లోర్ లీ డర్ పెద్ది స్వప్న మాట్లాడుతూ తహసిల్ధార్ కా ర్యాలయాన్ని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంగా మార్చుకోని కింది స్థాయి ఉధ్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలపై పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు .ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకలు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ ,కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ ,పాలెపు రాజేశ్వర్‌రావు ,గోనే యువరాజ్ ,మాజీ వైస్ఎంపిపి గందె శ్రీలత ,శ్రీనివాస్‌గుప్త, మామిండ్ల మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి అజ్మీర సౌమ్యలక్ష్మి , మాజీ సర్పంచులు నానబోయిన రాజారాం , పద్మ ,తిరుపతి అమరేంధర్ ,పెద్ద మోహన్‌రెడ్డి తదితరులు పాలోల్గొన్నారు.

# జన చైనా నిర్మాత మావో వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** జన చైనా నిర్మాత కామ్రేడ్ మావో 49 వర్ధంతి వేడుకలు నర్సంపేట పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈవేడుకలకు న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ హాజరై మావో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు చైనాలో ఉన్నటువంటి భౌతిక పరిస్థితులు నేడు భారతదేశంలో ఉన్నటువంటి పరిస్థితులు ఒకటే తీరుగా ఉన్నాయన్నారు. రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని పీడిత ప్రజలందరినీ సమీకరించి ఒక నూతన సమాజాన్ని నిర్మించి ప్రపంచ మానవాళికి దిక్సూచిగా నిలవడం జరిగిందన్నారు. ఆ వెలుగులో భారత దేశంలో పాలకవర్గాలు అనుసరిస్తున్న దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలని సమీకరించి అధికారంలో ఉన్నటువంటి హిందుత్వ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా బలమైనటువంటి విప్లవజమా నిర్మాణమే సరైన మార్గమని అన్నారు. దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా పోరాడకపోతే ప్రజలు అంధకారంగా మారుతారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు గట్టి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి, మల్లన్న, భద్రాజి, ఐఎఫ్‌టియు జిల్లా కోశాధికారి గౌర్రె ప్రదీప్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు ఆకుతోట రాజు, సాంబన్న, పెద్దకాసు మల్లన్న, ఐఎఫ్‌టియు డివిజన్ నాయకులు గొల్లెనఅశోక్ తదితరులుపాల్గొన్నారు.



# పిఇటి అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా రాజేష్ ఎన్నిక

**ప్రజాపక్షం/ నర్సంపేట :** వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పరికి ప్రశాంత్ అధ్యక్షతన గీతాంజలి డిజి స్కూల్ లో జరిగిన వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా విజ్ డమ్ హై స్కూల్ పిఈటి వజ్జ రాజేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అధ్యక్షులు పరికి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి యాట రవికుమార్ ముదిరాజ్, కోశాధికారి కరాటే భవాని చందిలు నియామక పత్రాన్ని అందించారు. వజ్జ రాజేష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన అసోసియేషన్ పెద్దలకు, బాధ్యులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను క్రమశిక్షణతో అసోసియేషన్ అభివృద్ధికి, క్రీడాకారులు, క్రీడారంగం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రైవేట్ పిఈటి అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఇటుకాల దేవేందర్, కందకట్ల సతీష్, ఇరుగదుదిండ్ల వెంకటరత్నం, సహాయ కార్యదర్శిలు ఓరుగంటి మహేష్, కుంట విజేందర్ యాదవ్, ఉరుసుల శేఖర్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి పుల్లూరి సుమన్ గౌడ్, మీడియా కార్యదర్శి సిరపురపు మహేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతన్నల ఉసురు తలుగుతుంది




**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు వారి పంటచేలాల్లో సరైన సమయంలో ఎరువులు యూరియా లేకపోవడంతో పంట దిగుబడి తగ్గుతుందనే ఆందోళనలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే సరఫరా చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ఒకరిపై ఒక నిందలు పెట్టుకొని యూరియా సరఫరాలో నిర్లక్ష్యమైన ధోరణిలో ఉండడంతో రైతులు నిత్యం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతన్నల ఉసురు తగులుతుందని, భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ నాయకుడు ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సూరయ్య అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో సూరయ్య మాట్లాడుతూ రైతులకు కూపన్లు ద్వారా నెక్కొండలో యూరియా స రఫరా చేస్తున్న అధికారులు ఎవరి మాట వినకుం డా ఉదయం పూటనే టోకెన్లు ఇచ్చి యూరియా సరపర చేయాలని లేని ఎడల రాత్రి వేళల్లో మహిళలు వృద్ధులు వికలాంగులు తీవ్రమైన ఇబ్బంది ఏదురుకొంటున్నారని అధికారులు ఇది గమనించాలని ఆయన అన్నారు. రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభు త్వం పంపిస్తున్న యూరియా ఇండెంట్ ప్రకారం మొత్తం లారీలలో వచ్చిన యూరియా బస్తాలు మొత్తం రైతులకు పంపిణీ చేయాలని ఇందులో ఎలాంటి పైరవీలు లేకుండా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కారింగుల సురేష్, పోలిశెట్టి సత్యం, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద



**ప్రజాపక్షం/ వరంగల్ :** విద్యార్థులు ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద కోరారు. వరంగల్ ఆటోనగర్ లోని గిర్మాజీపేట ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సామార్థ్యాలపై కలెక్టర్ డాక్టర్ సత్యశారద తరగతిలోనే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెరుగైన విద్య బోధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌ఓ విజయలక్ష్మి , తహసీల్దార్ ఇక్బాల్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భోపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదుచేయాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు, కొత్త అంగన్వాడి, గ్రామ పంచాయితి భవనాల నిర్మాణం, తదితర అంశాలప అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం కాన్ఫరెన్స్ హాల్‌లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరై ఇంకా నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లకి సంబంధించిన గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతం కావాలన్నారు. ఈ రివ్యూలో డీఆర్డీవో, డీపీవో, జెడ్పీ డిప్యూటీ సీఈవో, డిడబ్ల్యూవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలను చదును చేయించిన ఎస్ఐ సురేష్

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపం నుండి కొత్తకొండకు వెల్లే ఎల్లమ్మవాగువరకు ఉన్న గుంతల రోడ్డును మంగళవారం వేలేరు ఎసై ఎ సురేష్ రోడ్డుపై వెల్లే వాహనదారులకు ఆటంకం కలుగుతోందనే ఉద్దేశంతో మొరం పోయించి గుంతలను చదును చేయడం జరిగింది ఈకార్యక్రమాన్ని పలువురు బాటసారులు ఎసై సురేష్‌ను అభినందించారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈ నెల 19, 20, 21వ తేదీలలో హైధరాబాద్‌లో ఇర్వహించే ఫోటో ఎక్స్పో పోస్టర్‌ను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క ఫోటో గ్రాపర్ ఎక్స్పోలో పాల్గొని నూతనంగా వస్తున్న ఆవిష్కరణలు తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అద్యక్షుడు కుమారస్వామి, నాయకులు మదార్, మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం నాయకులురాంబాబు, నరేష్, వెంకన్న, ప్రదీప్, శ్రీనివస్, రమణ, సురేష్, శివప్రసాద్, ప్రశాంత్, మదార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ముఖ గుర్తింపు హాజరు నమోదు

## భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల యుడైస్ నమోదు, విద్యార్థులు, సిబ్బంది ముఖ గుర్తింపు హాజరు నమోదు నూరు శాతం అమలు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో విద్యార్థులు వివరాలు యుడైస్ లో నమోదు, ముఖ గుర్తింపు ద్వారా విద్యార్థులు, సిబ్బంది హాజరు నమోదు, అడ్మిషన్ల పురోగతి, ఉత్తమ ఫలితాల సాధన, సౌకర్యాల కల్పన వంటి అంశాలపై జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంక్షేమ అధికారులు, మోడల్ ఇంటర్ కళాశాల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హాజరు, ప్రతి ఉపాధ్యాయుని సమయపాలన పారదర్శకంగా నమోదు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ముఖ గుర్తింపు నమోదును నూరు శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ గుర్తింపు ప్రక్రియ వల్ల విద్యార్థుల, సిబ్బంది హాజరు నమోదులో పారదర్శకత ఉంటుందని తెలిపారు. ఇంటర్ లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత, నూరు శాతం ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఉజ్జ్వలన భవిష్యత్తు కల్పనలో భాగంగా లెక్చరర్లు ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 34 జూనియర్ కళాశాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 1644 మంది, ఇంటర్ రెండో సంవత్సరంలో 1566 మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, మోడల్ కళాశాలల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు రావాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా టీచర్లు కమిటీలుగా ఏర్పడి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్, కేజీబీవీ, మోడల్, అన్ని సంక్షేమ కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# ఇంతేజార్ గంజ్ పోలీస్‌స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ గారిని స్టేషన్ సిబ్బంది మొక్క అందజేసి సాదరంగా ఆహ్వానించారు. తరువాత కమిషనర్ గారు స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధి నిర్వహణపై సమీక్ష జరిపారు. స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరు, కేసుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, స్థానిక కాలనీల పరిస్థితులు, రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీల జాబితా తదితర అంశాలపై ఇన్‌స్పెక్టర్ షుకూర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సీపీ మాట్లాడుతూ సిబ్బంది ప్రజలతో మరింత సమన్వయంతో వ్యవహరించి, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. సిపితో పాటు సెంట్రల్ జోన్ డిసిపి శ్రీ షేక్ సలీమా, ఎఎస్‌పి శ్రీ శుభమ్ పాల్గొన్నారు.

# 15, 16న యుఎస్‌ఎఫ్ఐ జిల్లా మహాసభలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన (యుఎస్‌ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈనెల 15, 16న జరిగే హనుమకొండ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా నాయకులు మనోజ్ కోరారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సంక్షేమ హస్టళ్లు శిధిలావస్థలో ఉన్నాయని, అందులోనే విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమి పాఠశాలలో వసతులు తాగునీరు. మరుగుదొడ్లు, ఆట వస్తువులు, పూర్తి స్థాయి ఉపాధ్యాయులు లేకపోవడం వంటి ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న డిఇఒ, ఎంఇఒ, కాం ట్రాక్ట లెక్చరర్ పోస్టులు భర్తీచేయాలని డిమాండ్ చే సారు. విద్యారంగ సమస్యలపై ప్రభుత్వాలు దృష్టిసారించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మనోజ్, రమేష్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టిఎల్ఎం మేళాకు ఎంపిక



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా కేంద్రంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బోధన అభ్యసన సామాగ్రి (టిఎల్ఎం) మేళా మంగళవారం నిర్వహించారు. జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో భీమదేవరపల్లి మండ లం ముత్తారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి పాల్గొన్నారు. గత నెల 26న మండల స్థాయి టిఎల్ఎం మేళాలో బోధనాభ్యసన సమాగ్రితో సులభమైన పద్ధతిలో విద్యార్థులకు బోధన చేసినందుకు గాను మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. రాష్ట్ర స్థాయిలో టిఎల్ఎం మేళాకు ఎంపిక కావడంపట్ల మండల విద్యాధికారి సునీతా రాణి, సహ ఉపాధ్యాయులు ప్రియదర్శిని తదితరులు అభినందనలు తెలిపారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని ముల్కనూర్ పోలీసులు పట్టుకున్నారు. ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచార మేరకు పేకాట శిబిరంపై దాడులు చేసారు. వారి నుంచి పేక ముక్కలు, రూ.2వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి రమేష్



**ప్రజాపక్షం/ వరంగల్ :** పాలకుల నిర్లక్ష్యంతో పేరుకు పోతున్న స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, అందుకోసం క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ఆందోళనలు చేపట్టాలని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ గందరగోళపరుస్తున్న తీరు పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) నగర ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కార్యదర్శి కామ్రేడ్ మాలోత్ సాగర్ అధ్యక్షతన వరంగల్ పార్టీ ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలాడుతున్నాయని, బీసీలను మభ్యపెడుతూ కపటనాటకం ప్రదర్శిస్తున్నారని, కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే తమిళనాడు రాష్ట్రంలో వలే షెడ్యూల్ 9లో చేర్చి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయవచ్చని కానీ అది విస్మరించి రాజకీయ స్వార్థం కోసం ఆలోచిస్తున్నారన్నారు. ఈ క్రమంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా నిర్వీర్యం చేస్తూ నిధులు కేటాయించకుండా స్థానిక సమస్యలు పేరుకుపోయే విధంగా పరోక్షంగా కారణం అవుతున్నారని పేర్కొన్నారు. అందుకని తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న వరంగల్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. వీర తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవంలో భాగంగా తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్రపై ఈనెల 12న తొర్రూరులో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నగర నాయకులు ముక్కెర రామస్వామి, గణిపాక ఓదెలు, మహమ్మద్ మహబూబ్ పాషా, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, తాటికాయల రత్నం, పోలేపాక రవీందర్, దామెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం బ్యారేజిలో గల్లంతైన మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం సరస్వతీ బ్యారేజిలో నాటుపడవ ప్రమాదంలో గల్లంతైన మృతదేహం బుధవారం లభ్యమైంది. గోదావరిలో మంగళవారం ఇద్దరు మత్స్యకారులు ప్రయాణిస్తున్న నాటుపడవ అన్నారం బ్యారేజి పియర్ ను ఢీకొన్న ప్రమాదంలో ఒకరు వెంకటేష్ గల్లంతైన విషయం తెలిసిందే.స్థానిక జాలర్లతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా గోదావరిలో గల్లంతైన మృతదేహం లభ్యం కావడంతో పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## ముప్పనపెల్లి సహాయ నిధి అధ్యక్షుడు అబ్బు సతీష్



**ప్రజాపక్షం/కన్నాయిగూడేం :**మండలం ముప్పనపల్లి సహాయ నిధి వ్యవస్థాపక అధ్యక్షులు అబ్బు సతీష్, సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని న్నాయిగూడెం రైతు వేదికలో నిర్వహించారు. మండలంలో యువకులు రక్తదాతలు స్వచ్ఛందంగ ముందుకువచ్చి 64, యూనిట్ల రక్తం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌భద్రాచలం కు అందించడం జరిగింది, ముఖ్య అతిధులుగా కన్నాయిగూడెం మండలం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు, మాజీ ఎంపీపీ జనగం సమ్మక్క, కన్నాయిగూడేం పి హెచ్ సి, ఎంవో స్నేహారెడ్డి, ఎవో మహేష్, హాజరై మాట్లాడుతూ అన్ని దానల్లో రక్తదానం చేయటం ఆంటే ప్రాణదానం చేయడంతో సమానమన్నారు. రక్త దానం చేసిన దాతలకు శీల్డ్, సర్టిఫికెట్ లు, పండ్లు, జ్యుస్ అందచేశారు. బిఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, చిట్టెం శ్రీనివాస్, పూజారి కిషోర్, శ్రీధరి సుమన్, తాటి రాజబాబు, ముదురుకొల్ల బిక్షపతి, బిఆర్ఎస్ మండల యూత్ నాయకులు దుర్గం రాజేష్, సహాయ నిధి సబ్యులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# చిట్యాలలో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/చిట్యాల:**రక్తదానం ప్రాణదానంతో సమానమని,ప్రతీ ఒక్కరూ రక్తదానము చేయడానికి ముందుకు రావాలని స్థానిక ఎస్సై గన్నమనేని శ్రావణ్ కు మార్ అన్నారు. చిట్యాల మండలం కైలాపూర్ గ్రామానికి చెందిన క్రీ.శే.సకినాల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృ తి చెందాడు. కాగా మృతుడి జన్మదినాన్ని పురస్కరించుకొని "కైలాపూర్ మిత్ర బృందం" ఆధ్వర్యంలో, ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఎస్సై హాజరై ప్రారంభించి,రక్తదాతగా నిలిచి యువకులకు ఆదర్శంగా నిలిచారు. ఎస్ఐ గన్నమనేని శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం ఓ జీవితాన్ని కాపాడే పుణ్య కార్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పువ్వాటి వెంకన్న, చింతల సుమన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అక్షయ్, స్టాఫ్ నర్స్ సౌజన్య తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

# పాలాయిగూడెంలో హెల్త్ క్యాంపు



**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పాలయిగూడెంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారురాలు యమున ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది గ్రామ ప్రజలందరికీ వర్షాకాలంలో వచ్చే జ్వరాలు వ్యాధుల గురించి పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఇంటి చుట్టూ చెత్త గాని చెదారం అలాగే నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని కాచినా చల్లార్చిన నీటిని తాగాలని సూచించడం జరిగింది. గ్రామంలో మొత్తం రక్తపు పరీక్షలు జరిగినవి 47 మలేరియా డెంగ్యూ 2 కేసులు నమోదు అయ్యాయని వైద్యురాలు యమున తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మ హెచ్ వి భాగ్య లక్ష్మి ఏఎన్‌ఎం ఆశలు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ వేణుగోపాల్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గా వేణుగోపాల్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కంది మండలం ప్రజా పరిషత్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించిన వేణుగోపాల్ కొండాపూర్ ఎంపిడిఓగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపిడిఓ వేణుగోపాల్ ను సన్మానించి స్వాగతం పలికారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆద్వర్యంలో బేటీ బచావో ... బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఇష్ట జూనియర్ కళాశాల సంగారెడ్డి లో నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ సౌజన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ యాక్ట్ ఫోక్స్ యాక్ట్ వంటి బాలల రక్షణ చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ క్రైమ్స్ ఆన్లైన్ మోసాలు సోషల్ మీడియా ప్రభావాలు గురించి అవగాహన పెంచి బాధ్యతాయుతంగా టెక్నాలజీ వినియోగించుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరించి అలాంటి అలవాట్లకు దూరం పెట్టాలని సూచించారు. టీనేజ్లో ఎదురయ్యే ఆకర్షణలు ,మానసిక ఒత్తిళ్లు వంటి సమస్యలను సకాలంలో పరిష్కరించుకోవాలని కౌన్సిలింగ్ సేవలు, వినియోగించుకోవాలని సలహా ఇచ్చారు. విద్యార్థులు తమ కెరీర్ లక్ష్యాలు స్పష్టంగా సెట్ చేసుకొని క్రమశిక్షణ కష్టపడి చదవడం ద్వారా విజయాన్నిసాధించాలని ప్రేరేపించారు. పిల్లల వివాహ నిషేధ చట్టం మహిళల రక్షణ చట్టాలు, గురించి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఇష్ట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్ ఎస్ఐ నర్సింలు, ఎక్సిబిషన్ ఎస్ఐ దిలీప్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం పాల్గొన్నారు.



## బస్సును ఢీకొన్న కారు

### ముగ్గురికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అతివేగంతో వెళ్తున్న కారు ఆర్టీసీ బస్సును వెనుకాల నుండి ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ వద్ద జరిగింది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా పిట్లం కుచెందిన సాయి, నిజాంబాద్ జిల్లా కోటగిరికి చెందిన స్నేహిత్ లు హైదరాబాద్ నుండి తన సొంత గ్రామాలకు వెళ్లడానికి కారును ఆన్లైన్లో బుక్ చేసుకొని ఇంటికి వెళుతున్న క్రమంలో మండలంలోని రాంపూర్ గ్రామ శివారులోని 161 వ జాతీయ రహదారి పై సంగారెడ్డి నుండి నారాయణఖేడ్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను వెనకాల నుండి కారు ఢీకొంది. కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శంకర్ తెలిపారు.ప్రమాదం లో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమై నుజ్జునుజ్జుగా మారింది.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని సంగారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ఆరోపించారు. గ్రూప్ 1పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ప్రభుత్వం సమాదానం చెప్పాలని ఆయనడిమాండ్ చేశారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని చింతాప్రభాకర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు పరీక్షా కేంద్రాల కేటాయింపు హాల్ టికెట్లు, జారీ పరీక్ష ఫలితాల్లో అనుమానాలు ,అక్రమాల ఆరోపణల నేపథ్యంలో మంగళవారం హైకోర్ట ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలలోత చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాదానం ఏమిటని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి అవకతవకలు పాల్పడ్డ నీ నిర్లక్ష్యానికివిద్యార్థులుబలవుతున్నారని విమర్శించారు.

## అభివృద్ధి పనులు పరిశీలన



**ప్రజాపక్షం/గజ్వేల్:** వర్గల్ మండల కేంద్రంలో మంగళవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆయన త్వరలోనే పనులు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అలాగే సీసీ రోడ్డు నిర్మాణాలు పరిశీలించగా, అవసరమైన ప్రతి చోట అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. ఇందుకోసం నిధులు మంజూరైనట్లు చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు కేటాయించగా, వివిధ దశలలో ఉన్నట్లు చెప్పారు. వీరికి ఇప్పటికే మొదటి విడత రూ లక్ష చొప్పున అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా వర్తింపజేస్తుండగా, పేద వర్గాలకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ప్రవీణ్ గౌడ్, నీల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల నర్సారెడ్డి, వర్గల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల గోడ కూలిన ప్రదేశం తనిఖీ



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మునిపల్లి మండలం లింగంపల్లి లోని గురుకుల పాఠశాలలో ప్రమాదవ శాత్తు హాస్టల్ గోడ కూలి ముగ్గురు విద్యార్థులు స్వల్పంగా గాయపడిన ఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. జరిగిన ఘటనపై అధికారులతో మంత్రి చర్చించారు. హాస్టల్ లోని మిగిలిన భవనాల స్టాండర్స్ ను పరిశీలించి ఉపయోగానికి పనికిరాని వాటిని బ్లాక్ చేసి నివేదిక సమర్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. హాస్టల్ గోడ కూలి స్వల్పంగా గాయపడినముగ్గురు (3) విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని హాస్టల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల విద్యార్థుల క్లాస్ లు యదావిధిగా కొనసాగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/కొడిపల్లి:** కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లిలో మాజీ ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్ ఇంట్లోగ్యాస్ సిలిండర్ పేలడంతో ఒక ఇల్లు స్వల్పంగా ధ్వంసం కావడం జరిగింది. ఈ ఘటనలో బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ప్రత్యక్షంగా కలసి పరామర్శించిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రమాద సమయంలో ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడం సంతోషకర విషయం అని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందేలా ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందెలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు చల్ల శ్రీనివాస్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బుట్రాజ్ పల్లి మాజీ ఉప సర్పంచ్ వెంకటేశం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అజారుద్దీన్ కుర్ర శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి




**ప్రజాపక్షం/సంగారెడ్డి :** రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్న కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా లోని ఏఎన్ఎం లందరూ కలెక్టర్ కార్యాలయం ముందు దర్న నిర్వహించడం జరిగింది. బి .శ్యామల ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ,ఎంఏ రహమాన్ జిల్లాప్రధాన కార్యదర్శి బి.వెంకట రాజ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏఎన్ఎం పై మోపిన పని భారాన్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేయడం జరిగింది. ముఖ్యంగా ఏఎన్ఎంలు ప్రతిరోజు ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటూ వారి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఇటు సేకరిస్తున్న సమాచారాన్ని ప్రతి రోజు ఆన్లైన్లో చేయాలని కోరుతూ ఉన్నతాధికారులు ఒత్తిడి చేయుచున్నారు. దీంతో ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేస్తున్న ఎఎన్ఎంలు రాత్రి అంతా ఆన్లైన్ వారి యొక్క డిటెయిల్స్ రికార్డు చేయడం జరుగుతుంది. దీంతో తీవ్రమైన పని ఒత్తిడి పెరిగి అనారోగ్య సమస్యలకు గురువుతున్నారన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయిని ప్రసాద్ ,శారద రోజ మేఘన సునీత పుష్పలత స్వప్న శ్రీలత మీనా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** కౌడిపల్లిమండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో సోమవారం రోజు గ్యాస్ సిలిండర్ పేలి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ఇల్లు ధ్వంసం కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు నేనున్నానని భరోసా కల్పించారు. ఘటనలో ఇంట్లోని నిత్యావసర సరుకులు మరియు ఇతర సామాగ్రి పూర్తి గా ధ్వంసం అయ్యాయి. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. హెచ్పి గ్యాస్ మేనేజ్మెంట్ తో మాట్లాడి వారికి సంబంధించిన ఇన్సూరెన్స్ తొందరగా వచ్చే విధంగా అలాగే స్థానిక ఎమ్మార్వో ఎంపీడీవో వారికి సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రమాద సమయంలో ఎవరికీ ప్రాణనష్టం జరగకపోవడం సంతోషకరం అని బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎమ్మార్వో కృష్ణ ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీహరి, ఎంపీ ఓ కలి ముల్లా మాజీ జిల్లా కోప్షన్ మెంబెర్ మన్సూర్, సిడిసి మాజీ చైర్మన్ చిలుముల దుర్గా రెడ్డి టీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లాయిపేట ఎల్లం, మాజీ వైస్ ఎంపీపీ బోర్ల నవీన్, మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు అధ్యక్షులు గుజ్జరి ప్రవీణ్ పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలను కాపాడుకుందాం



**ప్రజాపక్షం/గజ్వేల్:** భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని తల్లి పేరిట ఒక్క మొక్క నాటాలనే వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అయితే ఇందులో ప్రభుత్వం ఉద్యోగులతోపాటు ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ కమిటీ సెక్రెటరీ జాన్ వెస్లీ తో కలిసి ఆయన మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ బహుళ ప్రయోజనాలు ఆశించి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మనిషికి జీవితాన్ని ఇచ్చే తల్లిని శాశ్వత జ్ఞాపకం చేసుకోవడం, గౌరవించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, జీవనోపాధి, మానవ మనుగడకు దోహదం, రాబోవు తరాలకు ఆక్సిజన్ అందించడం తదితర దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్, పంచాయతీ తదితర ఆఫీసుల వద్ద ఉద్యోగులు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను ప్రభుత్వం అప్పగిస్తుండగా, జిల్లాలో 14 వేల మంది ఉద్యోగులు భాగస్వాములైనట్లు చెప్పారు. మండల కాంగ్రెస్ బాధ్యులు సుఖేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి, వహీద్, నర్సింహారెడ్డి, యాదగిరి, నర్సాగౌడ్, హరినాథ్ గుప్త, ఉప్పల శ్రీనివాస్ గుప్త, మహంకాల శ్రీనివాస్ గుప్త, రామాగౌడ్, భాను ప్రియ, సూపర్వైజర్ మహిపాల్, కాంగ్రెస్ నేతలు గుంటూకు శ్రీనివాస్, నక్క రేగొండ గౌడ్, కన్నా యాదవ్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, అజ్గర్, అజహర్, సురేష్, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**ప్రజాపక్షం/చేర్యాల:** చేర్యాల మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాలకు సీఎంఆర్ఎఫ్ చెందిన చెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు.అనంతరం కాళోజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కాళోజి చేసిన పనులు కవితల వల్ల తెలంగాణ రచనల వల్ల తెలంగాణకు ఎంతో ఉపయోగపడ్డాయని తెలంగాణ భాష గొప్పదని చెప్పిన కాళోజిని అభినందించారు.అందుకే జనగామ నియోజకవర్గ తరపున నివాళులర్పించామన్నారు.కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రజలు వసతులతో చాలా ఇబ్బందులు పడుతున్నారని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఒక విన్నపం అత్యంత ప్రాముఖ్యత కలిపిన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయాన్ని మాస్టర్ ప్లాన్‌లో పెట్టకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైన మంత్రి చొరవ తీసుకొని పెట్టాలన్నారు.గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ రైతు రోడ్డు ఎక్కలేదని ఈ సంవత్సరం రైతులు ఒక యూరియా బస్తా కోసం 12గంటలు లైన్లో గడిపిన ఒక బస్తా దొరకడం లేదని లైన్‌లో నిలబడి బస్తా రాయించుకొని షాపుకు వెళ్ళేసరికి అయిపోయాయని చెప్పడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతుల సమస్యలను పట్టించుకోవాలన్నారు.

## ఇండస్ మెడికేర్ కార్మికులకు అవగాహన

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మం డల్ రామాయపల్లి గ్రామ శివారులోని ఇండస్ మెడికేర్ పరిశ్రమలో తూప్రాన్ డివిజన్ కు చెందిన షీ టీమ్ సమన్వయంతో మంగళవారం కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణం అందించడానికి అవసరమైన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వర్క్ ప్లేస్ హరాస్మెంట్ నివారణ,ఫిర్యాదు పరిష్కార విధానాల గురించి షీ టీమ్ పాత్ర అందించే సేవల గురించి వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పరిశ్రమ యాజమాన్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థల పరిశీలన

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రెవెన్యూ అధికారులు1.20 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలాన్ని రెవెన్యూ అధికారులు మంగళవారం ఆరోగ్య శాఖ అధికారులకు అప్పగించారు. వారు ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి టెండర్లను పిలిచి త్వరలోనే ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హరిప్రియ,సాయికృష్ణ, సర్వేయర్ ప్రశాంత్, మండల

# బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మొద్దు



**ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుటుందని, దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ అనేక సంక్షేమ పథకాలతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, మద్దూరు మండల తాజామాజీ ఎంపిటిసి, బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రాజు పేర్కొన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, తాజాగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ నివాసంలో మద్దూరు మండల తాజామాజీ ఎంపిటిసి, బిజెపి పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రాజు మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూరెళ్ల రాజు మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు అందరు సన్నద్ధం కావాలని పేర్కొన్నారు. ఇప్పటినుండే గ్రామాల్లోని ఇంటింటికి, గడపగడపకు బీజేపీ పార్టీ మోడీ సంక్షమ పథకాలను ప్రచారం చేయాలన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ అన్నారు.మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు.డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును అందకారం చేసుకోకూడదని మాదక ద్రావ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.మైనర్లు వాహనాలు నడపరాదని విద్యర్థుల తల్లిదండ్రులు రోడ్డు భద్రత నియమాలను పాటించి వాహనాలను నడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సహనాజ్ సుల్తానా,ఉపాధ్యాయులు,విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన సిఐ**

పర్యావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాని త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ అన్నారు.ఏక్ షేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటి తోటి సిబ్బందితో మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ,కానిస్టేబుల్ సిబ్బంది తదితరులున్నారు.

# 'హుస్నాబాద్'లో బిజెపి, కాంగ్రెస్ పోటాపోటీ నిరసన

**ప్రజాపక్షం/అక్కన్నపేట:** యూరియా కష్టాలు అన్నదాతలను వెంటాడుతున్నాయి.రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేసిన మరోవైపు రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెబుతున్న రాష్ట్ర పాలనా యంత్రాంగం మాటలపై అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు పంటలకు అనుగుణంగా యూరియా బస్తాలు సరఫరా అవుతున్నాయని,ప్రస్తుతం యూరియా కొరత లేదని అందుబాటులో వుందని జిల్లా పాలనాధికారులు సైతం తమ ప్రకటనల్లో పేర్కొంటున్నారు.కానీ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో ఒక్కో రైతు ఒక్కో బస్తాని చొప్పున పాసుపుస్తకాల లెక్కన తీసుకెళ్తున్నారు.కానీ రైతులు తీసుకెళ్ళే బస్తాల లెక్కకు..అధికారుల లెక్కలకు పొంతన సరితూగడం లేదనే చెప్పాలి.మరోవైపు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు,ప్రైవేటు ఎరువుల దుకాణ డీలర్లు ఇదే అదునుగా భావించి యూరియా బస్తాలకు లింకులతో ఇతర పెస్టిసైడ్స్‌ని అంటగట్టడమే కాకుండా అధిక ధరలకు ఎరువులు పెస్టిసైడ్స్ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఇటాంటి ఘాతుకాలపై విజిలెన్స్ అధికారులు



తనిఖీలను ముమ్మరం చేయాల్సి వుంది.

**యూరియా తిప్పలు..**

**పోటా పోటీ నిరసనలు..దిష్టిబొమ్మల దగ్ధం**

హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాపితంగా యూరియా కొరతకు మీరంటే మీరే కారణమని కాంగ్రెస్,బీజేపీ పార్టీలు పోటా పోటీ ధర్నాలు చేశారు.సోమవారం రోజున కాంగ్రెస్‌ఆధ్వర్యంలో యూరియా కొరతకు బీజేపీ పార్టీనే కారణమని ధర్నా,రాస్తారోకో చేశారు.ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్రానికి సరిపడా యూరియా అందించాలని కోరారు.తర్వాత మంగళవారం రోజున బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కానీ నిరసనల మధ్య రైతుల సమస్య ఇంకా అపరిష్కృతంగానే తాండవిస్తోంది.నిరసనలు మాని రైతాంగ గోడును పట్టించుకోవాలని అక్కన్నపేట మండల రైతులు మండిపడుతున్నారు.

## ఎరువుల కొరత ఇప్పడు ఎందుకు వచ్చింది..?

**ప్రజాపక్షం/,హుస్నాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో గత 11 ఏళ్లలో లేని యూరియా కొరత నేడు కాంగ్రేస్ పార్టీ నేతల చేతగాని పాలనతో కేంద్ర ప్రభుత్వంపై నిందలు ఎందుకు వస్తున్నరో వారి చిత్తశుద్ధికే వదిలి వేస్తున్నట్లు పట్టణ బిజెపి అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు తెలిపారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూరియను కాంగ్రేస్ నాయకలు యూరియనుకృత్రిమకొరత సృష్టంచి రైతులను మోసం చేస్తు కేంద్ర ప్రభుత్వం పై నిందలు వేస్తున్నరని అరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే ఏప్రిల్ నెల నుండి సెప్టంబర్ నెల వరకు ఈ వర్షకాలనికి సరిపడ యూరియా కేంద్రం ప్రభుత్వం అందించిన అధికార పార్టీ నేతలు కృత్రిమ కొరతను సృష్టంచి రైతులను మోసం చేస్తు అయోమయానికి గురి చేస్తున్నారని అరోపించారు.ఇప్పటికైన మంత్రి పొన్నంప్రభాకర్ యూరియ కొరతను తీర్చి రైతులకు సహకరించాలని సూచించారు.పట్టణ ఉపాధ్యక్షుడు నాగార్జున్, వెంకటేశ్, రాజెంద్ర,బొప్పిశెట్టిసాయిరాం, రాజు, తోట సమ్మయ్య, రవిందర్ , అనంతస్వామి, నరేశ్ పాల్గోన్నారు.

## యూరియాపై కొరత లేదని..కాంగ్రెస్ ధర్నాలు చేయడం సిగ్గుచేటు



**ప్రజాపక్షం/అక్కన్నపేట:** రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. స్వయాన రాష్ట్ర మంత్రులే మీడియా సాక్షిగా చెబుతుంటే స్థానిక నేతలేమో ధర్నాలు చేయడం విడ్డూరంగా వుందని బీజేపీ మండలాధ్యక్షుడు రామంచ మహేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్దం చేశారు. రైతులకు అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించి యూరియా నిర్ధారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.ఒకవైపు రాష్ట్ర మంత్రులే యూరియా కొరత లేదని వెల్లడిస్తుంటే..స్థానిక కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలో అన్నీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ పాలన ఆదర్శంగా నిలుస్తోందన్నారు.బీజేపీ పాలనలో రైతాంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న దేశ ప్రధానిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా నెలకొందని ,ప్రజాపాలనతో సంక్షేమాన్నీ గాలికొదిలేసారని విమర్శించారు.ఎన్నికల హామీలను విస్మరించి,అబద్ధపు హామీలతో గద్దెనెక్కి రైతన్నలను నట్టేట ముంచిందని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు జనగామ వేణుగోపాల్‌రావు,కర్ణకంటి నరేష్,చెరుకు సంపత్,మడక రవికుమార్,నునావత్ మోహన్‌నాయక్,గుగులోతు తిరుపతి,రైనా నాయక్,కళ్యాణ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు కృషి చేయాలి

**ప్రజాపక్షం/బెజ్జంకి:**పర్యావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ బి.సౌజన్య సూచించారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఉద్యోగి ఒక మొక్క నాటాలని కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు విధిగ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అంతే కాకుండా నాటిన మొక్కను సంరక్షించాలని అప్పుడే భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదే ఎందుకొచ్చింది?

**ప్రజాపక్షం/కొహెడ:** కొహెడ మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ మాట్లాడుతూ వాన కాలం పంటలకు గతేడాది సెప్టెంబర్ 8 వరకు 8.05 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు జరిగినప్పుడు రాని యూరియా కొరత ఈ ఏడాది వానకాలం పంటలకు సెప్టెంబర్ ఎనమిది వరకు 8.23 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగిందని, ఇంకా 25వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందని కాంగ్రెస్ ఎందుకు రైతులకు యూరియా అందించలేకపోతున్నారో రైతులకు సమాధానం చెప్పవల్సింది పోయి, నరేంద్ర మోడీ పై కేంద్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం సాగించడమే ప్రజాపాలననా అని ప్రశ్నించారు.వ్యాపారులతో కాంగ్రెస్ నాయకులు కుమ్మకై బ్లాక్ మార్కెట్ ద్వారా యూరియా విక్రయాలు సాగిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగేనే ఇస్తానని చెప్పిన హామీలు వృద్ధులకు వింతతువులకు నాలుగు వేలు, వికలాంగులకు ఆరు వేలు పింఛన్ పెంపు, మహిళలకు 2500, పెళ్ళైయిన అమ్మాయికి తులం బంగారం, ఒక లక్ష రూపాయాలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో హామీలను విస్మరించి ప్రజలు దుమ్మెత్తిపోస్తున్న ఈ తరుణంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కప్పి పుచ్చుకోవడానికే ప్రజల దృష్టిని మళ్ళించేందుకు కేంద్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం సాగించేందుకు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల విధానాన్ని ప్రజలు లోతుగా ఆలోచించాలని కోరారు.బిజెపి నాయకులుఖమ్మంవేంకటేశం,మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, పిల్లి నర్సయ్య, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, బండ జగన్, మ్యాకాల సురేందర్‌రెడ్డి, రామంచ రాంచంద్రరెడ్డి, కక్కర్ల దామోదర్, కంది సత్యానారయణరెడ్డి, చేపూరి తిరుపతి, నాగు అజయ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, సతీష్, శ్రీకాంత్ ఉన్నారు.

# ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన కవి కాళోజీకి నివాళి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రజాకవి పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి జిల్లా కలెక్టరేట్‌లో మంగళ వారం అధికారికంగా నిర్వహించి..జిల్లా కలెక్టర్ హైమా వతి , అదనపు కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ , తెలంగాణ ప్రజలను సామాజికంగా మెల్కోలిపి గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం పద్మ విభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవం గాప్ర కటించి అధికారికంగా ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్ డిఓ జైదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.



**సంగారెడ్డి :** కళ సాహిత్యం సామాజిక న్యాయం కోసం కాళోజి చూపిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని డిఆర్ఓ పద్మజారాణి అన్నారు. వెనుకబడిన తరగతులు ఆద్వ ర్యంలో కలెక్టరేటట్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ రాణి కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. డిఆర్ఓ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు ,ప్రజాకవి, కాళోజి తెలుగు సాహిత్యాన్ని కొత్త దిశగా మలి చారని కాళోజి రచనలు ప్రజలకు చైతన్యం నింపాయని తెలి



పారు. ఆయన జీవితం పాదాసిదాగా ఉన్నా ఆయన ఆలోచ నలు మహత్తరమని ,కాళోజి మాటలు ప్రజల మనసులను కదిలించే శక్తి కలిగినవని అన్నారు. కవిత్వాన్ని ప్రజల సమ స్యలతో మేళవించి సాహిత్యాన్ని ఒక ఉద్యమంగా మార్చిన వ్యక్తి కాళోజి మాత్రమేనని వివరించారు. సాహిత్యం తరత రాలను చైతన్య పరుస్తుందని ఆలోచనలు ఈ నాటి యువ తకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. వెనుకబ డిన తరగతు శాఖ అధికారి జగదీష్, అధికారులు సిబ్బంది, సాహితిప్రేమికులఉద్యోగసంఘాలప్రతినిధులున్నారు.

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** గీతంలో ఘనంగా కాళోజి 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాప్రజాకవిని స్మరించుకుని గీతం ఉన్నతాధికా రులు సిబ్బంది విద్యార్థులునివాళులర్పించారు. తెలంగాణ కవి రచయిత స్వాతంత్ర సమరయోధుడు శ్రీకాళోజి నారా యణరావు 111 వ జయంతిని గీతం డిమ్డ్ విశ్వవిద్యా లయం హైదరాబాదులోని స్టూడెంట్ లైఫ్ విభాగం వారు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రొపెసర్ కాళోజి నారాయణరావు ( 9 సెప్టెంబర్ 1914 13 నవంబర్ 2002) ప్రజా కవిగా ప్రసిద్ధి చెందారు. తన రచనల ద్వారా సామాజిక సృహను పెంపొందించడంలో పాటు మానవ విలువలను పరతిబింబించిన ప్రముఖ సాహత్యవేత్త అయన ఆపార కృషికి గుర్తింపుగా 1992 లో కాళోజికి పద్మవిభూ



షణ్, ఆవార్డును ఇచ్చి కేంద్ర ప్రభుత్వం సత్కరించగా ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉప కలపతి ప్రొఫెసర్ డీఎస్‌రావు పుష్పగుచ్చాలు ఆర్పించి కాళోజి శాశ్వత వారసత్వాన్ని గుర్తుచేసుకున్నారు. వెరపులేని రచయితగా స్వాతంత్ర్య సమరయోదుడిగా సామాన్య ప్రజల గొంతుకగా ఆయన పాత్రను ప్రోసీసీ కొనియాడారు. కాళోజీ రచనలు తరతరా లకు స్ఫూర్తినిస్తునే ఉన్నాయని తెలంగాణ సాంస్కృతిక గుర్తింపనకు చిహ్నంగా ఉన్నాయన్నారు. గీతం హైదరా బాదు రిసిగెంట్ డైరెక్టర్ డివీవీ ఎస్ఆర్ వర్మ అతిథ్య విభాగం క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంభికా పీలిప్ భోదన బోద నేతర సిబ్బందితో పాటు పలువురు విద్యార్థులు ఈ కార్యక్ర మంలో పాల్గొని ప్రజాకవి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ యొక్క గొప్ప సాహిత్య సాంస్కృతిక వారసత్వా న్నికాపాడటం ప్రొత్సహించడం పట్ల గీతం నిబద్దతను ఈ స్మారక కార్యక్రమం ప్రతిబింబించడంతో పాటు విద్యార్థు లలో సమాజిక **సంగారెడ్డి :** తెలంగాణ ప్రజాకవి పద్మవిభూ షణ్ డాక్టర్ కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరిం చుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఆర్ డిఎస్పీ నరేం దర్ కాళోజి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ నరేందర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలుగు,సాహిత్యా నికి తెలంగాణ ఉద్యమానికి అక్షర యోధులుగా నిలిచార న్నారు. ఆయన కవితా బావాలను తెలంగాణ యాసలో సలువుగా అందరికి అర్థమయ్యే విధంగా చెప్పేవారన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి కాళోజీ అన్నారు. ఈయన తెలంగాణ ఉద్యమాలతో పాటు స్వాతంత్ర ఉద్యమాలలో కూడా చురుకుగా పాల్గొన్నారు. ఆయన జివితాన్ని తెలంగాణ ప్రజల కోసం అంకితం చేసిన మహానీయుడు కాళోజీ అన్నారు. ఆడ్మినిస్ట్రేషన్ అదికారి ఇ కళ్యాని,డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ, ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు పిసిఆర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, పింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు ఆర్ఐ రామారావు, రాజశేఖర్ ఉన్నారు.

## అధికారులు సమయపాలన పాటించాలి

### మెదక్ ఆర్డిఒ రమాదేవి



**ప్రజాపక్షం/రేగోడ్:** అధికారులు సమయ పాలన పాటిస్తూ కార్యాలయాలకు చేరుకోవాలని మెదక్ ఆర్డి ఓ రమాదేవి అన్నారు మంగళవారం రేగోడ్ తాసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిత్తుగా తనిఖీ చేశారు పలు రికా ర్డులను పరిశీలించారు భూభారతి దరఖాస్తులు పెండింగ్ పై అడిగి తెలుసుకున్నారు పెండింగ్ లో ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దత్తారెడ్డి అర్ఐ ఫిరోజ్ ఖాన్ విజయలక్ష్మ అనంద్ రాములు రవీందర్ ఆపరేటర్ రాజు తదితరులు ఉన్నారు.

## పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** పట్టణంలోని స్వచ్ఛతపై 100 రోజుల కార్యక్రమంలో బాగంగా మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది అధ్వర్యంలో మంగళ వారం ర్యాలీ నిర్వహించారు.మున్సిపల్ కార్యలయల ం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్లేకార్డులతో ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ మల్లికార్జున్‌మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు అందరు తమ ఇంటి వందకు మున్సిపల్ వాహణం వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరే వేరుగా ఇవ్వాలని సూచించారు, ఇంటి యజమా నులు వారి ఇంటి పరిసరాల్లో పెంచిన మొక్కల చెత్తను పడివేయకుండ వాటిని నిల్వ చేసి కంపోస్టు ఎరువుల తయారు చేసుకుని పెరటి మొక్కలకు వినియోగించుకో వాలని అన్నారు మేనేజర్ సంపత్, సానిటర్ ఇన్సిపెక్టర్ బాల ఎల్లం, అర్ ఐ ప్రసాద్, సి ఐ శంకర్‌తో పాటు సిబ్బంది పాల్గోన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేత

### జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్

**ప్రజాపక్షం/పావన్నపేట:** ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని జిల్లా విద్యాశాఖాధికారి రాధాకి షన్ పేర్కొన్నారు. మంగళవారం పావన్నపేటలో జరిగిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సంధర్భంగా మాట్లాడుతు ఆదర్శవంత మైన సమాజాన్ని తయారు చేసే శక్తి ఉపాధ్యాయునికే ఉందన్నారు. పాఠశాలల్లో పరిపూర్ణ వికాస వంత మైన విద్య అందుతుందని చెప్పారు. ఉపాధ్యా యుడు అందించిన సేవల వల్ల ఎంతో మంది. ఐఏ ఎస్,ఐపిఎస్,డాక్టర్లు, ఇంజనీర్లు, క్రీడాకారులు, సైంటిస్టులుగా తయారవుతున్నారన్నారు.

### 28 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

పావన్నపేటమండల స్థాయిలో విశిష్ట సేవలు అందిం చిన 28 మంది టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కా రాలు అందించారు. వీరితో పాటు మండలం నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సాయిసిరికి,జిల్లా స్థాయికి ఎంపికైన.సాయిలు,చంద్రశేఖర్, మల్లేశం, దుర్గా ప్రసాద్ లకు పురస్కారాల అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంఇఓ ప్రతాప్ రెడ్డి, డీఎస్ఓ రాజిరెడ్డి, హెచ్ ఎంలు మహేశ్వర్, శ్రీనివాస్ రావు, ఆరోగ్యం, పీఆ ర్టీయు నాయకులు రాజు, వెంకట్రంరెడ్డి, ఏపీటీఎఫ్ నాయకులు బాల్రాజ్, నాయకులు ఎల్లం, మంగ నర్సింలు, టీచర్లు, అంజాగౌడ్ పాల్గొన్నారు.

## చాకరిమెట్ల హుండీ ఆదాయం రూ.6.42లక్షలు



**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండలంలోని చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి దేవాలయం హుం డిని దేవాదాయ, ధర్మాదాయశాఖ ఇన్సిపెక్టర్ రంగా రావు, ఆలయ ఫౌండర్ ఛైర్మన్ భాస్కరరాయిని ఆంజ నేయశర్మ ఆధ్వర్యంలో మంగళవారం లెక్కింపు చేప ట్టారు. గత 6నెలలకు సంబంధించిన హుండిని లెక్కించగారూ.6లక్షల42వేల43రూపాయలు వచ్చా యని అధికారులు తెలిపారు. హుండి ఆదాయాన్ని శివ్వంపేటలోని ఇండియన్ బ్యాంకులోని దేవా లయం ఖాతాలలో జమ చేస్తున్నట్టు ఈఓ శ్రీనివాస్ తెలిపారు.ఆలయహుండి లెక్కింపును శివకేశవ సేవా సమితి గ్రూపు సభ్యుల సంపూర్ణ సహకారాలతో చేప ట్టినట్టు ఆలయ అధికారులు తెలిపారు. చిన్నగొట్టి ముక్ల మాజీ ఎంపీటీసీ నర్సింగరావు, సింగాయపల్లి నారాయణరావు, చంద్రయ్యరావు, డీలర్ పాపయ్య చారీ, ఆలయ సిబ్బంది రామకృష్ణ ఉన్నారు.

## నానో యూరియా పిచికారితో అధిక లాభాలు




**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలంలోని నార్లాపూర్ గ్రామంలో దొంతినేని రేణుక రావు తమ వ్యవసాయ పొలంలో పది ఎకరాల వరి పంటకు డ్రోన్ ద్వారా నానో యూరియా పిచి కారి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నానో యూరియా వాడడం వల్ల వరి పంటకు మంచి ఫలితాలను ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి ఏఈవోలు శ్రీలత, మౌనిక, చంద్రం పాల్గొనడం జరిగింది.

## సదానందం దంపతుల సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** సదానందం దంపతుల సేవలు అభినం దనీయమని మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్ అన్నారు. మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన పంబళ్ల సదా నందం, సంగీత దంపతుల కుమారుడు పంబళ్ల గురుప్రసాద్ పుట్టి నరోజు సందర్భంగా మంగళవారం మండలంలోని బేతని అనాధా శ్రమంలో విద్యార్థులకు అన్నదానం నిర్వహించడమే కాకుండా పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్ మాట్లాడుతూ తన కుమారుని పుట్టినరో జును అనాధశ్రమంలోని చిన్నారుల మద్య సంతోషంగా నిర్వహిం చమే కాకుండా అనాధ చిన్నారులను సంతోష పరచడం కోసం విద్యార్థుల కడుపు నింపడం కోసం అనాదాశ్రమంలోని పిల్లలకు సహకారం అందించిన దాతలు సదానందం, సంగీత దంపతులకు బేతన సంరక్షణాలయం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల ఉపాధ్యాక్షులు కొంతాన్‌పల్లి భుమలింగం, మురళీ, మగ్దుంపూర్ కత్తి గిరిబాబు, మహ్మద్ కైఫ్, సాబెర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.